నవభూమి
జిల్లా అనుబంధం
03 ఫిబ్రవరి,2025 సోమవారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in

### ఘనంగా మాజీ ఎంపిటిసి చౌదరి బసవ

# జన్మదిన వేడుకలు

- కేకు కట్ చేసి సంబరాలు చేసిన టీడీపీ ఇంచార్జ్, నాయకులు
- అనతి కాలంలోనే ప్రజాదరణ పొందిన పత్రిక నవభూమి పత్రిక
- టీడీపీ ఇంచార్జ్ చేతులమీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ





**కౌతాళం, ఫిబ్రవరి02(నవభూమి న్యూస్) :**మాజీ ఎంపిటిసి చౌదరి బసవ జన్మదిన వేడుకలు ఆదివారం కార్యకర్తల నడుమ ఘనంగా నిర్వహించారు. చౌదరి బసవ స్వగృహంలో ముందుగా శివ స్వాముల పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో మంత్రాలయం ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి చౌదరి బసవ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇంచార్జ్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మంచి మనసున్న వ్యక్తిచౌదరి బసవ అని చెప్పారు. టీడీపీ పార్టీ గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేశారన్నారు.నవభూమి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన టీడీపీ ఇంచార్జ్అనంతరం నవభూమి పత్రిక క్యాలెండరును టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనతి కాలంలోనే ? నవభూమి పత్రిక ప్రజాదరణ పొందిందన్నారు. వాస్తవాలను ప్రజలకు చేరువ చేసే దిన్ పత్రికలకే మనుగడ ఉంటుందని ఆయన చెప్పారు. పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చేస్తున్నాయన్నారు. నేడు పత్రిక రంగం ఛానెళ్లకు పోటీగా ఆన్ లైన్ తాజా వార్తా సమాచారాన్ని అందిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్ నాయుడు , తెలుగుదేశం రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు , డాక్టర్ సెల్ అధ్యక్షులు రాజనంద్, కాకం రామంజి , అద్దాల శ్రీరామ్ , సూర్య యూత్ అమ్మవాలి, గొట్టయ్య, గిరి తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



**అంతర్జాతీయ స్కేటర్ జెస్సిరాజ్‌కు భారత ప్రభుత్వం పురస్కారం జోగన్నపాలెం గ్రామస్తులచే ఘన సన్మానం**

### గంజాయి మురాలను

# డేగలా వేటాడుతోంది ఈగల్‌టీం

- ఏపీని వైసీపీ గంజాయిమయంగా మార్చేంది
- వైబ్ 10కే రన్‌లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి
- 10కే రన్‌లో శాప్ ఛైర్మన్ రవినాయుడు, అహుడా ఛైర్మన్ వరుణ్
- కూటమి వచ్చిన ఆరు నెలల్లోనే గంజాయిని కట్టడి చేశాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి




**అనంతపురం ఫిబ్రవరి 02 నవభూమి :**గతంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఏపీలోనే ఉండేవని.. కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిని పూర్తిగా కట్టడి చేశామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సే నో టూ డ్రగ్స్ నినాదంతో అనంతపురం కోసం పరుగు పేరుతో ఆదివారం నగరంలో 10కే రన్ నిర్వహించారు. వీ వైబ్ అధినేత్రి రాధా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాప్ ఛైర్మన్ రవినాయుడు, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ లు హాజరయ్యారు. కలెక్టరేట్ వద్ద ఈ రన్ ను శాప్ ఛైర్మెన్ రవినాయుడు, ఎమ్మెల్యే దగ్గుపాటి, టీసీ వరుణ్ ప్రారంభించారు. ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ బృందంతో వందల సంఖ్యలో యువత ఈ రన్ లో పాల్గొన్నారు. సే నోటూ డ్రగ్స్ నినాదాలు చేస్తూ ఈ పరుగు సాగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఏ కళాశాలలో చూసినా డ్రగ్స్ దొరికేదని రాష్ట్రాన్ని గంజాయి మయంగా మార్చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిని పూర్తిగా అరికట్టామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో పోలీసులు ఈగల్ టీం పేరుతో గంజాయి ముఠాలను డేగలా వెంటాడుతున్నారన్నారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ అనంతపురంలో డ్రగ్స్ మహమ్మారిని నియంత్రించాలన్నారు. డ్రగ్స్, గంజాయి కట్టడికి అనంతపురం యువత పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. డ్రగ్స్ నియంత్రణకు క్రీడలు దోహదపడుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతపురం జిల్లాను క్రీడా హబ్ గా మారుస్తామని రవినాయుడు అన్నారు. డ్రగ్స్ కట్టడికి కృషి చేస్తున్న వీ వైబ్ నిర్వాహకుల సేవలు అభినందనీయని గంజాయి కట్టడికి అనంతపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కృషి



చేస్తుందని అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా డ్రగ్స్ నియంత్రణ పై ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. ఈ కార్యక్రమంలో నార్కో టీం సభ్యులు, వి వైబ్ ప్రతినిధులు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి బీసీ సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, తెలుగుయువత నగర ప్రధాన కార్యదర్శి బొమ్మినేని శివ, తెలుగు మహిళ నాయకురాళ్ళు చరిత, మంజుల, తెలుగుదేశం పార్టీ నాయకులు ధరూర్ ఓబుల నాయుడు, బెస్త అంజి, జయరాం నాయక్, పోతులయ్య, వేలూరు మారుతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరులో ఘనంగా టిడిపి రాష్ట్ర నాయకులు కంప్యూటర్ ప్రసాద్ జన్మదిన వేడుకలు



**దెందులూరు ఫిబ్రవరి 2 నవభూమి** :తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు.ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి ప్రధాన అనుచరుడు టీడీపీ రాష్ట్ర నాయకులు చల్లా వెంకటసత్య వరప్రసాద్ కంప్యూటర్ ప్రసాద్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో ఏలూరులో నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు కంప్యూటర్ ప్రసాద్‌కు. పలువురు ప్రముఖులు తెలిపారు.

# ఆంధ్ర విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడిగా రోహిత్ నియామకం



**దెందులూరు ఫిబ్రవరి 2 నవభూమి** :ఆంధ్ర విద్యార్థి సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షుడిగా గుడిపూడి రోహిత్ ను ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం అశోక్ రెడ్డి రోహిత్ ను నియమిస్తూ నియామక పత్రాలను అందించారు. గుడిపూడి రోహిత్ ఇప్పటివరకు ఏలూరు నియోజకవర్గ ఆంధ్ర విద్యార్థి సంఘం కన్వీనర్ గా పనిచేస్తున్నారు. విద్యార్థుల సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ ఎంతో క్రమశిక్షణతో సంఘం బలోపేతానికి కృషి చేస్తున్న దెందులూరు మండలం పోతునూరు గ్రామానికి చెందిన గుడిపూడి రోహిత్ ను ఏలూరు జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా నూతన ఆంధ్ర విద్యార్థి సంఘం అధ్యక్షులుగా ఎంపికైన రోహిత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తన జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసిన రాష్ట్ర నాయకత్వానికి విద్యార్థులు సమస్యలు పరిష్కరించేందుకు విద్యార్థి సంఘం బలోపేతానికి చిత్తశుద్ధితో నిజాయితీతో కృషి చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర విద్యార్థి సంఘం పలువురు నాయకులు రోహిత్ ను అభినందించారు.

# ఉంగుటూరు ఎంఎంసీ చైర్మన్ పదవి యాదవ సామాజికవర్గానికి కేటాయించాలని తెలుగుదేశం పార్టీ

## జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులని కోరిన యాదవ్ సంఘం నాయకులు



**దెందులూరు ఫిబ్రవరి 2 నవభూమి** :ఉంగుటూరు నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని బీసీ యాదవ సామాజిక వర్గానికి కేటాయించాలని ఏలూరు జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ముమ్మడి చింత యాదవ్ మరియు జిల్లా యాదవ సంఘం నాయకులుతో కలిసి ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు కలిసి వినతి పత్రం అందజేశారు. దానికి సానుకూలంగా స్పందించి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్నని జిల్లా అధ్యక్షులు వారికి తెలియ చెప్పారు. ఈ కార్యక్రమం లో మన ఏలూరు జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ముమ్మడి చింతయ్య. రాష్ట్ర యువ నాయకులు కాట్రు బాలు . రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి మల్లిపూడి రాజు ఉంగుటూరు నాయకులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్కేటర్ జెస్సిరాజ్‌కు భారత ప్రభుత్వం పురస్కారం

# జోగన్నపాలెం గ్రామస్తులచె ఘన సన్మానం

- జెస్సి రాజును అభినందించిన రెవరెండ్ ఆనంద్ కొండ .అలగ్జాండర్ పలువురు పాస్టర్లు
- మాత్రపు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘన సన్మానం





**దెందులూరు. 2. ఫిబ్రవరి నవభూమి** :నేటి బాలబాలికలకు యువతకు జెస్సీ రాజ్ ఆదర్శంగా నిలిచి రికార్డు సృష్టించారని జోగన్నపాలెం గ్రామ మాజీ




సర్పంచ్ పసుమర్తి ప్రభాకర్ రావు. ప్రస్తుత సర్పంచ్ పసుమర్తి రాజేశ్వరి. జోగన్నపాలెం సహకార సంఘం బ్యాంకు మాజీ అధ్యక్షులు డాక్టర్ పసుమర్తి మధుబాబు అన్నారు.మారుమూల గ్రామంలో పుట్టి పెరిగినప్పటికీ పట్టుదల కృషితో జాతీయ. అంతర్జాతీయ రాష్ట్రస్థాయిలో తన తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి పేరు తీసుకొచ్చిన 9వ తరగతి చదువుతున్న మన జోగన్నపాలెం గ్రామానికి చెందిన విద్యార్థి జెస్సీ రాజ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో పాటు అత్యంత ప్రముఖులు మన్ననలను సైతం పొంది దేశ ప్రజలను ఆకర్షించి రికార్డు సృష్టించిందని ఏలూరు సిఎస్ఐ చర్చి కౌన్సిల్ రెవరెండ్ ఫాదర్ ఆనంద కొండ. రెవరెండ్ ఫాదర్ లు అలెగ్జాండర్.జాషువా దైవజనులు. ప్రతాప్. వేణు. కాంతారావు అన్నారు. ఆదివారం దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామంలోని జెస్సిరాజ్ సొంత నివాసంలో జోగన్నపాలెం గ్రామస్తులు పలువురు ఫాదర్లు మాత్రపు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూతన కృషి నిరంతర సాధన పట్టుదలతో అంతర్జాతీయ స్కేటర్ లో భారత ప్రభుత్వ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి ముర్ము. దేశ ప్రధాని నరేంద్ర మోడీ. చేతుల మీదుగా అందుకొని ఏలూరు జిల్లా దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామానికి చెందిన మాత్రపు రాజారావు. సూర్యకాంతమ్మకుమారుడు సురేష్ రాధా దంపతుల కుమార్తె మాత్రపు జెసిరాజ్ దేశవ్యాప్తంగా జోగన్నపాలెం గ్రామానికి చెందిన తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేసింది.విజయవాడ ఎన్ఎంఎస్ పాఠశాలలో జెస్సీ రాజ్ తొమ్మిదవ తరగతి చదువుతుంది 9 వ ఏట నుంచి స్కేటింగ్ లో ఆసక్తి కలగడం శిక్షణ వైపు మొగ్గుచూపుడంతో గమనించిన తల్లిదండ్రులు ప్రోత్సహించి కోచ్ సింహాద్రి వద్ద శిక్షణ ఇప్పించారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో స్కేటింగ్లో 50 పథకాలను జెస్సిరాజ్ సాధించింది. గత సంవత్సరం లో జూన్ నెలలో ఆసియా కప్ ప్రపంచ కప్ పోటీల్లో విజయం సాధించి భారతదేశం క్రీడా ఖ్యాతిని ఖండాంతరవ్యాప్తి చేసింది న్యూజిలాండ్ లో జరిగిన ప్రపంచ ఓషియాన పసిఫిక్ కప్పు ఛాంపియన్షిప్ 20 24 లో తనకంటే పెద్దవాళ్లతో తలపడి ప్రపంచ క్రీడాకారులను వెనక్కి నెట్టి భారతదేశానికి బంగారు పతకాన్ని సాధించింది. ఈ ఘనత మన జోగన్నపాలెం గ్రామానికి కాకుండా మన ఆంధ్రప్రదేశ్కు మన దేశానికి గర్వ కారణమని అన్నారు. గోపన్నపాలెం గ్రామంలోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ కళాశాల లో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నతానియల్ ప్రత్యేకంగా కళాశాల కు ఆహ్వానించి కాలేజీ ఆధ్వర్యంలో స్కేటర్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన జెస్సీ రాజ్ ను శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ కళాశాల ఆవరణలో జెస్సీ రాజ్ ను ఘనంగా సన్మానించారు . జెస్సీ రాజ్ మన దేశానికి మరింత పేరు తెచ్చే విధంగా మరిన్ని అవార్డులు తీసుకురావాలని ఆకాంక్షించి ఆశీర్వదించారు.

# యేసుక్రీస్తు సువార్త మహాసభలలో పాల్గొని దైవాశీస్సులు పొందండి

- నేటి నుండి నాలుగో తేదీ వరకు యేసుక్రీస్తు సువార్త మహాసభలు పాస్టర్ జాన్ వెస్లీ
- ఘనంగా యేసుక్రీస్తు సువార్త 49వ వార్షికోత్సవ వేడుకలు




**దెందులూరు. ఫిబ్రవరి 2 నవభూమి** :భీమడోలు. దెందులూరు మండలాల పరిధిలోని గుండుగొలను గ్రామంలోని కృపా క్షేత్రములో నేటి నుండి నాలుగు రోజులపాటు యేసుక్రీస్తు సువార్త మహాసభలు వైభవంగా నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ మహా సభలలో పాల్గొని దైవాశీస్సులు పొంది సుఖ, సంతోషాలతో జీవించాలని పాస్టర్ పి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దైవజనులు పి యోహాను, సత్యకృప లు మాట్లాడుతూ గత 49 సంవత్సరాలుగా యేసుక్రీస్తు ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ఈ మహాసభలను నిర్వహిస్తున్నామ న్నారు. ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా దైవవరం కలిగిన అనేకమంది దైవజనులతో వాక్య పరిచర్య చేయడంతో పాటు, అద్భుతమైన స్తుతి ఆరాధన, హృదయాలను కదిలించే వర్తమానాలు, రోగుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయబడునని తెలిపారు. ఈ మహాసభలకు విచ్చేసే భక్తులందరికీ ఉచిత భోజన వసతి ఏర్పాట్లు చేసామన్నారు. ప్రజలందరూ ఈ మహాసభలలో పాల్గొని కరుణామయుని కృపా కటాక్షములు పొంది సుఖ సంతోషాలతో జీవించి ఆ దేవాది దేవునికి మహిమ కలుగునట్లు ప్రార్థించాలన్నారు. ఈ మహాసభలలో ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం గాయకులచే అద్భుతమైన స్తుతి ఆలాపనలు ఆలపించి ఆ దేవాది దేవుని మహిమ పరచబడునని తెలిపారు. ఈ అద్భుత అవకాశాన్ని జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రసిద్ధ దైవ జనులు ప్రసంగికులుగా రెవరెండ్ పాస్టర్ జాన్ వెస్లీ. పాస్టర్ జ్యోతి రాజు. పాస్టర్ జెర్మియా. పాస్టర్ డేవిడ్. పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని అన్నారు.



## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఫిబ్రవరి 02 : నవభూమి :**03వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉరుకుంద సన్నిధిలో సుప్రీమ్ కోర్ట్ అడ్వకేట్ కాకర్ల చంద్రశేఖర్



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 02 (నవభూమి న్యూస్) :**ఉరుకుంద ఈరన్న స్వామి సన్నిధిలో సుప్రీంకోర్టు అడ్వకేట్ కాకర్ల చంద్రశేఖర్ కుటుంబ సమేతంగా స్వామివారికి పూజలు నిర్వహించారు.కర్నూలు జిల్లా, కౌతాళం మండలం లోని ఉరుకుంద ఈరన్న స్వామికి ఈ నెల 1 నుండి 3 వ తారీఖున జరుగుతున్న మహాకుంభాబిషేకంలో భాగంగా సుప్రీమ్ కోర్ట్ న్యాయవాది కాకర్ల చంద్రశేఖర్ కుటుంబసమేతంగా పాల్గొనటం జరిగింది.వారికి ప్రోటోకాల్ ప్రకారం ఆలయ అర్చకులు స్వాగతం పలికి, ఉరుకుంద శ్రీ ఈరన్న స్వామి వారి చిత్రపటం మరియు తీర్థప్రసాదాలు అందచేశారు. అయన మాట్లాడుతూ,ఈ సారి మహెూత్సవాలకు చేసిన ఏర్పాట్ల గూర్చి ఆలయ అధికారులను మరియు సిబ్బందిని కొనియాడారు.

## ఉరుకుంద ఈరన్న స్వామి మహా కుంభాభిషేకానికి విరాళాలు అందజేసిన గ్రామస్థులు



**కౌతాళం, ఫిబ్రవరి02(నవభూమి న్యూస్):** జిల్లాలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయంలో జరుగుతున్న మహా కుంభాభిషేకానికి స్వామివారి దేవస్థానానికి... ఉరుకుంద గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అందరూ కలిసి విరాళాలు అందజేశారు. తమకు తోచినంత సహాయంతో విరాళంగా రూ.3,29,200 స్వామి వారి కార్యక్రమానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకుడు కురుగోడు , గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు ఆలయ ఉప కమిషనర్ మేడిపల్లి విజయరాజుకు విరాళం అందజేశారు. విరాళాలు అందజేసిన గ్రామస్తులను వారు అభినందించారు.

### అంతర్జాతీయ స్కేటర్ జెస్సి రాజ్‌ను సన్మానించిన

# రెవరెండ్ ఫాదర్ పి.బాల





**దెందులూరు. 2. ఫిబ్రవరి నవభూమి :**చిన్ననాటి నుండి క్రమశిక్షణ నిరంతర సాధన మంచి మార్గం తల్లిదండ్రుల ప్రోత్సాహం దేవుని ఆశీస్సులు ఉంటే దేశస్థాయిలోనే బంగారు పథకం సాధించడం చాలా సంతోషంగా ఉందని సెయింట్ జాన్స్ విద్యా సంస్థల కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ డాక్టర్ పి బాల అన్నారు . ఆదివారం సోమవరపుపాడు లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ. రాష్ట్రపతి ముర్ము. గవర్నర్ నజీర్ చేతుల మీదగా స్కేటర్ క్రీడలో బంగారు పతకం సాధించిన జెస్సీ రాజ్ ను ఫాదర్ పీ బాల ఘనంగా సన్మానించారు. ఏలూరు జిల్లా దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామానికి చెందిన మాత్రపు రాజారావు. సూర్యకాంతమ్మ కుమారుడు మాత్రాపు సురేష్ రాధా దంపతుల కుమార్తె మాత్రపు జెసిరాజ్ దేశవ్యాప్తంగా జోగన్నపాలెం గ్రామానికి చెందిన తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేసింది.విజయవాడ ఎన్ఎంఎస్ పాఠశాలలో జెస్సీ రాజ్ తొమ్మిదవ తరగతి చదువుతుంది 9 వ ఏట నుంచి స్కేటింగ్ లో ఆసక్తి కలగడం శిక్షణ వైపు మొగ్గుచూపుడంతో గమనించిన తల్లిదండ్రులు ప్రోత్సహించి కోచ్ సింహాద్రి వద్ద శిక్షణ ఇప్పించారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో స్కేటింగ్లో 50 పథకాలను జెస్సిరాజ్ సాధించింది. గత సంవత్సరం లో జూన్ నెలలో ఆసియా కప్ ప్రపంచ కప్ పోటీల్లో విజయం సాధించి భారతదేశం క్రీడా ఖ్యాతిని ఖండాంతరవ్యాప్తి చేసింది న్యూజిలాండ్ లో జరిగిన ప్రపంచ ఓషియాన పసిఫిక్ కప్పు ఛాంపియన్షిప్ 20 24 లో తనకంటే పెద్దవాళ్లతో తలపడి ప్రపంచ క్రీడాకారులను వెనక్కి నెట్టి భారతదేశానికి బంగారు పతకాన్ని సాధించింది. ఈ ఘనత మన జోగన్నపాలెం గ్రామానికి కాకుండా మన దేశానికే గర్వకారణమని ఫాదర్ రెవరెండ్ డాక్టర్ పి బాల జెస్సిరాజ్ చిన్నారి తో పాటు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.

# అనంతపురం నగరంలో వైసీపీకి గట్టి షాక్

- చేతన్ కళ్యాణ్ మీడియా వర్క్స్ అధినేత సాకే శివానంద కూడా టిడిపిలో చేరిక
- వైసీపీలో కనీసం డివిజన్ అభివృద్ధికి నిధులు ఇవ్వలేదన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
- గతంలో కాంగ్రెస్, వైసీపీలో కీలకంగా పని చేసిన బాలాంజినేయులు
- 19వ డివిజన్ కార్పొరేటర్ బాలాంజినేయులు టీడీపీలోకి చేరిక



**అనంతపురం ఫిబ్రవరి 02 నవభూమి :**అనంతపురం నగరంలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ ఆ తర్వాత వైసీపీలో కీలకంగా ఉన్న 19వ డివిజన్ కార్పొరేటర్ బాలాంజనేయులు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ కార్పొరేటర్ బాలాంజనేయులు, చేతన్ కళ్యాణ్ మీడియా వర్క్స్ అధినేత సాకే శివానంద లకు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలాంజనేయులు, సాకే శివానందలు మాట్లాడుతూ నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి తాము పార్టీలో చేరినట్లు వెల్లడించారు. ఆయన నాయకత్వంలో నగరం మరింత అభివృద్ధి చెందుతుందని నమ్మి పార్టీలోకి వచ్చానన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ బాలాంజనేయులు లాంటి మంచి వ్యక్తి పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయన గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీ, వైసీపీలో కీలకంగా ఉంటూ ఆ పార్టీల కోసం కష్టపడ్డారన్నారు. అయితే ఇలాంటి వారిలో చాలా మందికి వైసీపీలో గుర్తింపు ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ హయాంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఆయన పార్టీలోకి వచ్చారన్నారు. కచ్చితంగా బాలాంజనేయులుకు పార్టీలో తగిన ప్రాధాన్యం ఉంటుందన్నారు. అనంతపురం నగరంలో ఇప్పటికే 30 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. 19వ డివిజన్ లో కూడా అభివృద్ధి పనులు మొదలు పెట్టినట్లు వివరించారు. వైసీపీ హయంలో కనీసం కార్పొరేటర్లకు తమ డివిజన్లలో అభివృద్ధి చేసేందుకు నిధులు కూడా కేటాయించలేదన్నారు. అలాగే చేతన్ కళ్యాణ్ మీడియా వర్క్స్ అధినేత సాకే శివానందకు కూడా పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ ఒక బీసీ నేత అయిన బాలాంజనేయులు వరుసగా 3సార్లు కార్పొరేటర్ గెలవడం చిన్న విషయం కాదన్నారు. అలాంటి నేత టిడిపి తెలుగుదేశం పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. కచ్చితంగా క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీలో బీసీ నేతలకు తగిన ప్రాధాన్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగారామ్, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నర్సింహులు, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, రాయలసీమ బలి సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటిరమేష్, తెలుగుదేశం పార్టీబెస్త సాధికార కమిటీ రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి ఆర్యవైశ్య సంఘం నాయకుడు కృష్ణం రఘు, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ సద్గురు కృష్ణావధూత వారి ఆశ్రమంలోమరి సిద్ద తాతపురాణ ప్రవచనం

## నూతన జంటలకు తాళి, కాలి మెట్లు అందజేసిన వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు



**కౌతాళం, ఫిబ్రవరి02(నవభూమి న్యూస్ :**కౌతాళంలోని శ్రీ శ్రీ శ్రీ సద్గురు కృష్ణావధూత వారి ఆశ్రమంలో నాలుగు రోజులపాటు మరి సిద్ద తాత పురాణ ప్రవచన కార్యక్రమం జరిగింది. ఈ పురాణ ప్రవచనంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే ఐదవ రోజు శ్రీకృష్ణ అవధూత ఆశ్రమంలో నూతన వధువులకు తాళి, ముత్తు, కాలి మెట్లు ఇచ్చి నూతన వధూవలను వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు దేశాయి ప్రహ్లాద ఆచారి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ద తాత పురాణ ప్రవచన కార్యక్రమం ప్రశాంతంగా ముగిశాయన్నారు. నూతన వధూవరులకుతాళి, ముత్తు, కాలి మెట్లు అందించడం సంతోషంగా ఉందని చెప్పారు. మానవసేవే మాధవ సేవ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్ దినకర్, ఉప సర్పంచ్ సక్రి తిక్కయ్య ,మాజీ సర్పంచ్ అవతారం, వార్డ్ మెంబర్ రామకృష్ణ, ఉమాపతి, మండల నాయకులు సత్యప్ప స్వామి, సమ్మద్,వడ్డే అంజి, బసవ, జెసిబి డ్రైవర్ మారి తదితరలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బీవీని కలిసిన టౌన్ బ్యాంక్ నూతన పాలక వర్గం

## ప్రమాణస్వీకారంకు ఎమ్మెల్యే బీవీని ఆహ్వానించిన పాలకవర్గం



**ఎమ్మిగనూరు,ఫిబ్రవరి 02 (నవభూమి) :**కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నూతన పాలకవర్గం చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, వైస్ చైర్మన్, సభ్యులు అందరూ కలిసి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల ఫిబ్రవరి 07వ తేదీ టౌన్ బ్యాంక్ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నూతన టౌన్ బ్యాంక్ చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, వైస్ చైర్మన్ బండ నర్సప్ప, డైరెక్టర్లు రవికుమార్, నవీన్ కుమార్, మహబూబ్ బాషా, షాలేము, నరసింహులు, గిరి, వాల్మీకి రాజు, వెంకటేశ్వర రెడ్డి, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్‌తో మీకోసం రద్దు: కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం .ఫిబ్రవరి 2.నవభూమి.** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న కారణంగా ప్రతి సోమవారము నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమాలు నిర్వహించడం లేదని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల మూడో తేదీ నుండి కలెక్టరేట్ కార్యాలయంలో మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలు ఎన్నికల నియమావళి ముగిసే వరకు నిర్వహించడం జరగవు అని అన్నారు .గ్రామ సచివాలయాలలో ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చన్నారు.

# వైసీపీ బలోపేతంలో మీ పాత్ర కీలకం

## యువజన విభాగం ఓ సైన్యంలా పని చేయాలి

◆ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి ◆ కేసులు, బెదిరింపులకు ఎవరూ భయపడొద్దు

◆ వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ ◆ ఫిబ్రవరి 5న చేపట్టే 'ఫీజు పోరు' పోస్టర్లు ఆవిష్కరణ





**అనంతపురం ఫిబ్రవరి 02 : నవభూమి :**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో యువజన విభాగం కీలక పాత్ర పోషించాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న కనకదాస కళ్యాణ మండపంలో వైసీపీ యువజన విభాగం నేతల ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన అనంత వెంకటరామిరెడ్డి.. వైసీపీ బలోపేతంపై వారికి దిశానిర్దేశం చేశారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత వైఎస్ జగన్ ఎదుర్కొన్న కష్టాలను వివరించారు. ప్రతిపక్షంగా ఉన్నప్పుడు యువజన విభాగం ఎలాంటి పాత్ర పోషించిందో తెలియజేశారు. అధికారంలోకి వచ్చాక ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. యువత అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని తెలియజేశారు. వైసీపీ హయాంలో గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా మేనిఫెస్టోను అమలు చేశామని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్నా ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోరాటాలు చేయడానికి ఎవరూ భయపడొద్దని తెలిపారు. అధికార పార్టీ నేతల బెదిరింపులు, అక్రమ కేసులపై కలిసికట్టుగా పోరాటం చేద్దామన్నారు. మనలో ఎవరికి ఇబ్బంది వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని చెప్పారు. సోషల్ మీడియాను సమర్థవంతంగా వాడుకుని ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఒక రాజకీయ పార్టీగా వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షానే నిలుస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే రైతు సమస్యలు, విద్యుత్ చార్జీల పెంపుపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేశామని, ఎవరూ ఊహించని విధంగా స్పందన వచ్చిందన్నారు. ఫిబ్రవరి 5వ తేదీన విద్యార్థుల సమస్యలపై నిర్వహించే 'ఫీజు పోరు'కు పెద్ద ఎత్తున యువత తరలిరావాలని పిలుపునిచ్చారు. యువజన విభాగం నాయకులు కళాశాలలకు వెళ్లి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలను తెలియజేయాలన్నారు. వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటబాట పడదామని పిలుపునిచ్చారు. అన్ని నియోజకవర్గాల్లో యువజన విభాగం కమిటీలు త్వరలోనే పూర్తవుతాయన్నారు. ఎక్కడికక్కడ ప్రజల సమస్యలను, కూటమి నేతలు ఇచ్చిన వాగ్ధానాలను గుర్తు చేస్తూ ఆందోళన చేయడానికి సిద్ధం కావాలన్నారు. ఫిబ్రవరి 5వ తేదీన జరిగే ఫీజుపోరుకు అందరూ సమాయత్తం కావాలని తెలిపారు. అనంతరం ఫీజు పోరుకు సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో యువజన విభాగం అనంతపురం, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులు శ్రీనివాస్ దత్తా, అబ్దుల్ బషీద్, తలారి చరణ్, రవి, వైసీపీ యువజన విభాగం నాయకులు సురేష్, లోకనాథ్‌రెడ్డి, బుల్లె జగదీష్, వినీత్, మణికంఠ రాయల్, కిరణ్, చంద్రశేఖర్, బిల్లే నాగార్జున, మైను, సాకే కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చమ్మ పేరంటాలమ్మతల్లి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

◆ 4 నుండి గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం

◆ ఘనంగా శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి 68వ వార్షికోత్సవ వేడుకలు





**దెందులూరు. ఫిబ్రవరి 2 నవభూమి :**రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను ఫిబ్రవరి 4వ తేదీ నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇప్పటికే ఆలయం చుట్టూ భారీ విద్యుత్ లైట్ అలంకరణలు చిత్ర విచిత్ర ఆకర్షణగా ఉండే బొమ్మలతోపాటు భక్తి పార్వస్యం కలిగేలా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీడితోపాటు అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాలను ఫిబ్రవరి నాలుగో తేదీన ఉత్సవాల సందర్భంగా శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని మంగళవారం నాలుగో తేదీ పసుపుతో అలంకరణ చేయడం జరుగుతుందని ఐదో తేదీ బుధవారం నిమ్మకాయ కుంకుమలతో అర్చన అలంకరణ. గురువారం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని విశేష అలంకరణ చేయడం జరుగుతుందని శుక్రవారం గాజులతో అలంకరణ శనివారం గంధంతో అలంకరణ. ఆదివారం నెమలి పెంఛన్లతో అలం కరణ సోమవారం రక ఎరకాల పూలతో ప్రత్యేక అలంకరణ మంగళవారం గాలా యగూడెం గ్రామ దేవత గ్రామ పుట్టింటి చీరతో అలంకరణ. 12వ తేదీ ఆఖరి రోజు శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లికి రకరకాల కూరగాయలతో ప్రత్యేక అలంకరణతో జరుగుతుందని గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయం వద్ద రకరకాల విద్యుత్ కాంతులతో డిజిటల్ లైట్లను ఏర్పాటు చేశారు. శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ని వేలాదిమంది భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకోనున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు దెందులూరు ఎస్సై శివాజీ ఉత్సవము మరియు కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు పూర్తిస్థాయిలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు దెందులూరు ఎస్సై శివాజీకి తెలిపారు.

# నిండు ప్రాణాన్ని కాపాడిన సిఐ ప్రశాంత్ కుమార్



**అమలాపురం ఫిబ్రవరి 2.నవభూమి :**అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం శివారు చల్లపల్లి వద్ద శుక్రవారం రాత్రి జరిగిన లారీ ప్రమాదంలో పర్ర పేటకు చెందిన కుంచె అనిల్ అనే యువకుడు కాలు తెగిపడి తీవ్ర గాయాలు పాలయ్యాడు వెంటనే కాకినాడలో ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు కాగా పేదవాడైన యువకునికి వైద్యానికి డబ్బులు లేకపోవడంతో ప్రమాదానికి గురిచేసిన లారీని నిలిపి గ్రామస్తులు ఆందోళనకు దిగి రోడ్డుపై బైఠాయించారు భారీ వాహనాలు రాకపోకలు నిలిచిపోవడంతో ఈ విషయం తెలిసిన రూరల్ సీఐ డీ ప్రశాంత కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్రమబద్ధం చేసి దిశలో పరిస్థితిని గమనించి మానవతా దృక్పథంతో వైద్య నిమిత్తం 20వేల రూపాయలు తన వంతు సహాయంగా ఇవ్వటంతో తహసీల్దార్ భాషా దివాకర్ 10 వేల రూపాయలు ఎస్ఐ చవల రాజేష్ పదివేల రూపాయలు తో పాటు దాతలు అందజేసిన రెండు లక్షల రూపాయలు బాధితుని వైద్యం నిమిత్తం అందజేశారు. సీఐ సాహసోపేతమైన తీరును స్థానికులు నాయకులు ప్రసంచించారు.

# హెచ్ఆర్ పర్మినెంట్ మేకప్ అకాడమీని ప్రారంభించిన ఎమ్మెల్యేలు శ్రీధర్ రెడ్డి,ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు,ఫిబ్రవరి 2,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని 20వ డివిజన్ పరిధిలో స్నేహనగర్ దగ్గర నూతన హెచ్ ఆర్ పర్మినెంట్ మేకప్ ఇంటర్నేషనల్ బ్యూటీ అకాడమీ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,20వ డివిజన్ కార్పొరేటర్ మహేష్ లు పాల్గొని.. హెచ్ ఆర్ పర్మినెంట్ మేకప్ ఇంటర్నేషనల్ బ్యూటీ అకాడమీఅధినేత రేష్మ,నారాయణరెడ్డి, బంధుమిత్రులతో కలసి అట్టహాసంగా హెచ్ ఆర్ పర్మినెంట్ మేకప్ ఇంటర్నేషనల్ బ్యూటీ అకాడమీని ప్రారంభించారు.ఈ సందర్భంగా హెచ్ ఆర్ పర్మినెంట్ మేకప్ ఇంటర్నేషనల్ బ్యూటీ అకాడమీఅధినేత రేష్మ మాట్లాడుతూ హెచ్ ఆర్ పర్మినెంట్ మేకప్ ఇంటర్నేషనల్ బ్యూటీ అకాడమీ ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యేలకు,ప్రముఖులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ అకాడమీలో మహిళలకు ప్రత్యేకంగా బ్యూటిషన్ పై కోచింగ్ కోచింగ్ తో పాటు సర్టిఫికెట్ ఇచ్చి మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్యూటిషన్ అకాడమీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోసం చంద్రబాబు ఎన్నో హామీలు ఇచ్చారు..తర్వాత మరిచారు

- పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా అడ్డుకుంటున్నారు
- ఫీజు ఫోరు" తో ప్రభుత్వం మెడలు వంచుతాం ◆ 5న "ఫీజు పోరు" కార్యక్రమాన్ని విజయవంతంచేయండి
- 3800 కోట్లు ఫీజు బకాయిలు విడుదల అయ్యేదాకా పోరాటం కొనసాగిస్తాం
- 'రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి
- సంపద సృష్టించేది ఎప్పుడు సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చేది ఎన్నడు
- పోస్టర్లను విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి





**అనంతపురం బ్యూరో ఫిబ్రవరి 02 నవభూమి :**అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికలకు ముందు కాకమ్మ కథలు చెప్పిన చంద్రబాబు... అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకుండా కట్టుకథలు చెబుతున్నారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న చేపట్టబోయే "ఫీజు ఫోరు" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో "ఫీజు ఫోరు"కు సంబంధించిన పోస్టర్లను తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద విద్యార్థులు ఉన్నత చదువుల కోసం జగనన్న ప్రభుత్వం పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ పథకం ద్వారా అండగా నిలిచింది. 2014-19 వరకు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం తూట్లు పొడిచింది. ఈరోజు మళ్లీ అదే ఎజెండాగా చంద్రబాబు కొనసాగిస్తున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా అడ్డుకుంటున్నారు. 3800 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అప్పటిదాకా ఉద్యమాలు చేస్తూ పేద విద్యార్థులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. "ఫీజు పోరు" తో ప్రభుత్వ మెడలు వంచుతామన్నారు.కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి మొండి చేయి..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొండి చేయి చూపించారు. 21 మంది ఎంపీలతో కేంద్రాన్ని నిలబెట్టిన కూటమి పార్టీలు, అదే కేంద్రం నుంచి బడ్జెట్ సాధించలేకపోయినా కొన్ని మీడియాలు నోరు మెదపడం లేదు. ఆయా పార్టీల ప్రతినిధులు రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్లో ప్రవేశపెట్టే బడ్జెట్లో రాష్ట్రానికి ఏ న్యాయం చేస్తారో? బీహార్లో 12 మంది ఎంపీలు ఉన్న జేడీయు ప్రభుత్వం కేంద్రం నుంచి నిధులు తెచ్చుకోవడంలో సఫలీకృతులయ్యారు. మరి చంద్రబాబు ఎందుకు కేంద్రం ముందు సాగిలపడి సాష్టాంగ నమస్కారాలు చేస్తున్నారో అర్థం కావడం లేదు. పోలవరం ప్రాజెక్టు 45.72 మీటర్ల వరకు నిర్మాణం పూర్తి చేస్తే రాష్ట్రంలో 600 గ్రామాలకు తాగు నీరు తీసుకురావచ్చు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని సాకారం చేయొచ్చు. కృష్ణా, గోదావరి జిల్లాల్లో లక్షలాది ఎకరాలు ఆయకట్టు స్థిరీకరణ, కొత్త ఆయకట్టుకు నీరు తీసుకురావచ్చు. 960 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయొచ్చు. విశాఖ నగరానికి తాగునీరు అందించవచ్చు ఇన్ని ఉపయోగాలు జరగాలంటే పోలవరం ప్రాజెక్టు 150 అడుగుల నిర్మాణం చేయాల్సి ఉంది. వీటి నిధులపై ఎందుకు మాట్లాడడం లేదు.ఎన్నికలకు ముందు అన్ని ప్రాంతాలకు వెళ్లి... మీ అభివృద్ధికి మాది హామీ అని చెప్పిన కూటమినేతలు, ఈరోజు ఏ ఒక్క ప్రాంత అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తెచ్చుకోలేకపోయారు.ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లుంది..సంపద సృష్టి తర్వాతనే సూపర్ -6 పథకాలు అమలు చేస్తామనే చంద్రబాబు మాటలు చూస్తుంటే ఏరు దాటాక తెప్ప తగలేసినట్లు ఉంది. అప్పట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 14 లక్షల కోట్లు అప్పులు ఉన్నాయంటూ ప్రముఖ పత్రిక లో రాయించారు. 12.5 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయంటూ పురుందేశ్వరితో చెప్పించారు. 10 లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని స్వయంగా చంద్రబాబునే చెప్పారు. తీరా ఇటీవల అసెంబ్లీ లో బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో 6.13 లక్షల కోట్లు అప్పులు ఉన్నట్లు అధికారులు తేల్చారు. 14 లక్షల కోట్ల అప్పులు ఉన్నట్లు భావించే ఆరోజు సూపర్ సిక్స్ పథకాలు అమలుకు హామీ ఇచ్చారు కదా? మరి ఈరోజు ఎందుకు అమలు చేయడం లేదు. నిధుల కోసం కేంద్రాన్ని ఎందుకు గట్టిగా అడగలేకపోతున్నారు. బిజెపి మిమ్మల్ని ఏమైనా బ్లాక్ మెయిల్ చేస్తుందా?. మీరు అధికారంలోకి వచ్చింది ప్రజల కోసం కాదు మీ వ్యాపారాలు చేసుకోవడానికి అనేది ఈరోజు తేటతెల్లమవుతోంది. నేనే గొప్ప పరిపాలనా దక్షుడినట్టు డబ్బాలు కొట్టుకునే చంద్రబాబు.. సూపర్ సిక్స్ పథకాలు ఇవ్వకపోతే మా కాలర్ పట్టుకోండి అంటూ ఆరోజు ఆయన, కొడుకు లోకేష్ అన్నారు మరి ఈరోజు రాష్ట్ర ప్రజలు ఎవరి కాలర్ పట్టుకోవాలి.ఈ హామీల అమలు ఏవీ బాబు.. ఇంట్లో ఎంతో మంది పిల్లలు ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి తల్లికి వందనం కింద 15 వేలు రూపాయలు ఇస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు సిలిండర్లు, నిరుద్యోగ యువతకు ప్రతినెలా 3 వేలు భృతి, 18 ఏళ్లు దాటిన మహిళలకు ప్రతినెల 1500 రూపాయలు, రైతులకు ఏటా 20 వేలు, 50 ఏళు దాటిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సామాజిక పింఛన్లు ఇస్తామని చెప్పారు. ఇవన్నీ కూడా మైండ్ ఉండే ఆరోజు చెప్పారా? లేదా మైండ్ దొబ్బి మాట్లాడారా? మోసం చేయాలని ప్రీ ప్లాన్ గా అబద్ధాలు చెప్పినట్లు అర్థమవుతోంది.

# కోడూరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి పాదాలు ఊరేగింపు





**మాడుగుల ఫిబ్రవరి 2 నవభూమి :**మాడుగుల : మండలంలోని ఎమ్.కోడూరు గ్రామం లో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మ అమ్మవారి కి నూతనంగా తయారుచేసిన అమ్మవారి పాదాలను ఊరేగిస్తూ అమ్మవారి పండగను నిర్వహించారు.గ్రామానికి చెందిన ప్రస్తుతం విశాఖలో నివాసముంటున్న రాపర్తి సూర్య నారాయణ సత్యవతి దంపతులు అమ్మవారి పాదాల ఊరేగింపును ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివారం ఉదయాన్నే శ్రీ మోద కొండమ్మ అమ్మవారి కి పట్టు వస్త్రములతోనూ , వెండి ఆభరణాలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం 11 గంటల సమయంలో 11 ఘటాలతో సత్యనారాయణ కుటుంబ సభ్యులు నూతనంగా ఇత్తడితో తయారుచేసిన అమ్మవారి పాదాలను గ్రామ పురవీధులలో మేళ తాళాలతో ఊరేగించి అమ్మవారి ఆలయానికి చేరుకొని ఆలయ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి సంజీవ రావుకు పాదాలను సమర్పించి , పూజలు నిర్వహించారు.ఆలయం వద్ద భజన కార్యక్రమాన్ని చేపట్టారు.మధ్యాహ్నం ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు భక్తులు అమ్మవారి నీ దర్శించుకొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఎంఆర్ పెదబాబు సహకారంతో నిర్మించిన అచ్చమ్మ పేరంటాలమ్మ ఆలయంలో కళా వేదిక నిర్మాణం పూర్తి




**దెందులూరు.ఫిబ్రవరి 2 నవభూమి :** మండలంలోని గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయం ఆవరణలో ఏలూరు కు చెందిన ఎస్ ఎం ఆర్ సంస్థల అధినేత. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులు అందించిన రూ 5 లక్షల రూపాయల విరాళంతో నిర్మించిన శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయావరణలో పెద్ద గా నూతన కళా వేదిక నిర్మాణం పూర్తి అయిందని గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయం కమిటీ సభ్యులు తెలిపారు.

## ముత్తాబత్తుల వారి ఆత్మీయ కలయిక మొదటి మహోత్సవం విజయవంతం



**అమలాపురం ( నవభూమి) : అ**మలాపురం రూరల్ మండలం పేరూరు లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ దాసరి అరుణా మాట్లాడుతూ ముత్తాబత్తుల వారి ఆత్మీయ కలయిక ఏర్పాటు చేయడం చాలా అనందాయకం అని తాను ముత్తాబత్తుల వారి కుటుంబ సభ్యురాలిను అని మీ అందరి మధ్య ఈవిధంగా కలుసుకోవడం ఆనందంగా ఉందని అందరం ఒకే తాటి పై కలుపుకుని కష్ట సుఖాల్లో పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు.మరో విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకట్రావు మాట్లాడుతూ పేద దనిక తేడా లేకుండా అందరూ ఒకే చోట కలుసుకోవడం మొదటి వార్షికోత్సవం లో కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో పేద వారికి వైద్య సౌకర్యం ఏర్పాటు చేసే విధంగా ముత్తాబత్తుల వారి పేరిట ఒక ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసే విధంగా ముందుకు వెళ్ళడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తాబత్తుల వి వి సత్యనారాయణ, సి బి సి ఎన్ సి కాలేజీ డైరెక్టర్ ముత్తాబత్తుల రత్న కుమార్,ముత్తాబత్తుల వెంకట్రావు, నాగేశ్వరరావు, ఎం రమణ, ఎం శ్రీనివాసరావు, ఎం నీలకంఠం, ఎం ఏడుకొండలు, ఎం ఆనంద్, ఎం ముత్తాబత్తుల భానుమతి, ఎం సత్యనారాయణ, ఎం శ్రీనివాస్, ఎం కనకరాజ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లోనూ రాణించాలి: డీఎఫ్‌వో

**మహానంది-నవభూమి :** అనురాగ్ మీనా ఆకాంక్షించారు. మహానంది సమీపంలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ కళాశాలలో గత నాలుగు రోజుల నుంచి జరుగుతున్న రాష్ట్ర స్థాయి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలల మధ్య క్రీడా పోటీలు శనివారం ముగిసాయి. ఇందులో ఓవర్ ఆల్ ఛాంపియన్‌షిప్‌ను (క్రీడల్లో) మారూటేరు వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు సాధించగా, ఓవర్ ఆల్ చాంపియన్ షిప్( సాంస్కృతిక)ను మడక శిర వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు కైవసం చేసుకున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.జయలక్ష్మి తెలిపారు. విజేత జట్లకు ప్రముఖులు బహుమతులు అందజేశారు. స్టూడెంట్ ఆఫైర్ డీన్ డాక్టర్ కరుణ సాగర్, డైరెక్టర్ ఆఫ్ డిప్లొమా కళాశాలల ఆఫీసర్ వెంకటేశ్వర్లు, నంద్యాల ఏడీఆర్ జాన్సన్, ఇన్‌చార్జి స్టూడెంట్ యాక్టివిటీస్ ఎల్.విజయ భాస్కర్, ఫిజికల్ డైరెక్టర్ రవికాంత్ రెడ్డి, శాస్త్రవేత్తలు శ్రీనివాసరెడ్డి, మాధవి, స్వరాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ స్వామి ఆలయ గోపుర కలశ ప్రతిష్టాపన











**కోసిగి ఫిబ్రవరి 02(నవభూమి ) :**మండల కేంద్రం కోసిగిలో పద్మశాలి కుల బంధువుల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన గోపుర శిఖర కలశ ప్రతిష్టాపన అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఆదోనికి చెందిన వేద పండితులు గరుడాద్రి వెంకటసుబ్బయ్య శాస్త్రి నేతృత్వంలో వేద మంత్ర లు పటిస్తుండగా కలస ప్రతిష్టాపన చేపట్టారు. ప్రతిష్టాపన అనంతరం ప్రాణ ప్రతిష్ట, కల న్యాసము, అరుణ హెూమము, ప్రతిష్ట దేవతల మూల మంత్ర హెూమము, బలి హరణము, పూర్ణాహుతి, కుంభాభిషేకము, మహా మంగళ హారతులు గావించి విశేష పూజలు చేపట్టారు. ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వై బాలనాగి రెడ్డి, హాజరైయారు. అయన కు వేద పండితులు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. ఆయనకు ఆలయ కమిటీ అధ్యక్షులు వై ఆంజనేయులు ఆధ్వర్యంలో శాలువా పూలమాలవేసి సన్మానించి స్వామివారి మెమొంటోను అందజేశారు. అలాగే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి, టిడిపి జిల్లా యువ నాయకులు దివాకర్ రెడ్డి, పద్మశాలి సంక్షేమ సంఘం రాయలసీమ జోన్ అధ్యక్షులు కొంగతి లక్ష్మీనారాయణ, త్రిబుల్ ఐటీ కళాశాల రిజిస్టర్ కేతారి గురుమూర్తి, ఆదోని పద్మశాలి సంఘం అధ్యక్షులు నీలి లక్ష్మణస్వామి, బ్రహ్మానంద, కోసిగి సంఘం నాయకులు, జేరు బండి నరసింహులు, డాక్టర్ లక్ష్మన్న, డాక్టర్ నాగరాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి వైద్యుల సేవలు అమోఘం

- గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి.. మంచి గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తా
- టిడిపి సీనియర్ నాయకులు, కిమ్స్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరి నాయుడు
- కమ్యూనిటీ పారా మెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన గిరి నాయుడు



**నెల్లూరు,ఫిబ్రవరి 2,(నవభూమి)** ::గ్రామీణ వైద్యులకు ఎటువంటి అర్హత లేకపోయినా వారి అనుభవంతో ప్రజలకు వైద్యం అందిస్తున్నారని.. గ్రామీణ వైద్యుల సేవలు అమోఘమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,కిమ్స్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరిగిరి నాయుడు కొనియాడారు.నెల్లూరు నగరంలోని తాళ్లూరి గిరి నాయుడు నివాసంలో కమ్యూనిటీ పారామెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్- నెల్లూరు (ఆర్.ఎం.పి- గ్రామీణ వైద్యుల)తో కలసి2025 డైరీని ఆవిష్కరించారు.అనంతరం గిరి నాయుడుకి శాలువాలతో ఆర్ఎంపీ వైద్యులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గిరి నాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందరి చోటా సరైన సమయంలో రోగులకు వైద్యం అందిస్తూ.. రోగుల ప్రాణాలు కాపాడడంలో గ్రామీణ వైద్యులు సూపర్ స్పెషాలిటీ వైద్యులుగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు.గ్రామీణ వైద్యుల సేవలకు మంచి గుర్తింపు వచ్చే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ పారామెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్ - నెల్లూరు అధ్యక్షులు డాక్టర్ ఖాజామియ్య,వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిరాజ్,సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరి కేశవ చౌదరి,ప్రధాన కార్యదర్శి భాను కిరణ్,ఉపాధ్యక్షులు దశకంటది శర్మ (చిన్న),సయ్యద్ ఖాజామొహిద్దిన్, చాంద్ బాషా,సమాచార ప్రచార కార్యదర్శి ఏ.ప్రసాద్,మహిళా అధ్యక్షులు ఎం.వి సుకన్య,చెన్నై హాస్పిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ చైర్మన్ ఎస్ వి రమేష్,జాయింట్ సెక్రెటరీ లు జాలాది కృష్ణవేణి,జావీద్,వెంకన్న బాబు,రమణ, బాల మురళి,గోవింద్,ఖాజా రసూల్ ప్రశాంతి, జమీర్, నాగమణి,ప్రసాద్,నాయకులు,అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## 94.71 శాతం పింఛన్ల పంపిణీ



**భీమవరం–నవభూమి :** ఎన్‌టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ శనివారం జిల్లాలో 94.71 శాతం పూర్తయింది. మొత్తం 2,27,086 మందికి పింఛన్లు పంపిణీ చెయ్యవలసి ఉండగా 2,15,082 మందికి అందించారు. సోమవారం మిగిలిన వారికి అందిస్తారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి పెన్షన్‌లు పంపిణీ ప్రారంభించగా ఉదయం 11 గంటల ప్రాంతం నుంచి సర్వర్ సమస్య తలెత్తటంతో పంపిణీ మందకొడిగా సాగింది. దీంతో అధికారులు అప్రమత్తమై సమాచారాన్ని జిల్లాస్థాయి అధికారులకు అందించారు. మరలా సర్వర్ సమస్య పరిష్కారం కావడంతో పెన్షన్‌లను వేగవంతంచేశారు.కాళ్లలో కలెక్టర్ పంపిణీ కాళ్ళ మండలం కోపల్లె ఎస్సీ కాలనీ, కాళ్ళ బీసీ కాలనీలో కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్‌దారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా ఇంటి వద్దనే పింఛన్ ఇస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు పడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్‌టీఆర్ భరోసా సామాజిక భద్రత కింద వివిధ రకాల పెన్షన్లు ఒకటవ తేదీనే నూరు శాతం లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. వ్యాధిపీడితులు, దివ్యాంగుల పట్ల సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రేమతో మెలగాలని కోరారు. పెన్షన్‌దారులు ఎవరూ ఇబ్బంది పడకుండా అధికారులు ప్రతి గడపకు వెళ్ళి పెన్షన్ సొమ్ము అందజేయాలని అదేశించడం జరిగిందన్నారు. పింఛన్ల మొత్తాన్ని లబ్ధిదారులు పొదుపుగా వాడుకుని ఆరోగ్యాన్ని భద్రంగా కాపాడుకుని సంతోషంగా జీవించాలని కలెక్టర్ కోరారు. డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్‌ఎస్ వేణుగోపాల్, ఏపీవో టి.మురళీకృష్ణ, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి సీఎం కృషి



**నంద్యాల–నవభూమి :** పింఛన్ల పంపిణీ సమయంలో లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం కనిపించిందని, పేదల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని రాష్ట్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. పట్టణంలోని 1వ వార్డులో శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పింఛన్‌ను పెంచిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఏటా రూ. 250 పెంచుతానన్న జగన్మోహన్‌రెడ్డి మాట త ప్పారన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ ను పెంచటంతో పాటు ప్రతి నెలా 1వ తేదీనే ఇస్తున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో పబ్లిసిటీ తప్ప అభివృద్ధి శూన్యమని న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ అన్నారు. పట్టణంలోని 1వ వార్డులో అసంపూర్తి నిర్మాణంతో ఉన్న నీళ్ల ట్యాంకును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన హామీ మేరకు ట్యాంకు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మంత్రి వెంట కమిషనర్ నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్ నాగార్జున, తెలుగు దేశం పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.బండిఆత్మకూరు: ప్రతి నెల ఒకటో తేదీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందజేసి పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయయని, పేదల సంక్షేమానికి ఆయన కృషి చేస్తున్నారని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. శనివారం బండిఆత్మకూరులో ఎంపీడీవో దస్తగిరి, ఏపీఎం రాజశేఖర్ రెడ్డితో కలిసి లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు. టీజీపీ చైర్మన్ కంచర్ల మనోహర్‌చౌదరి, శ్రీశైలం ట్రస్టుబోర్డు మాజీ సభ్యుడు డాక్టర్ చిట్టిబొట్ల భరద్వాజశర్మ, టీడీపీ మండల అ?ధ్యక్షుడు నరసింహారెడ్డి, బైరెడ్డి సుబ్బారెడ్డి, లక్ష్మిరెడ్డి, జాకీర్‌ఖాన్, బుగ్గరాముడు, సర్పంచ్ రామచంద్రుడు, రామసుబ్బయ్య, బాబు, ఈశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సాయిబాబారెడ్డి, మదనభూపాల్, బాలుడు, చలమయ్య, అబీద్, అంజాద్ పాల్గొన్నారు.

### టిడిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి


# విధ్వంస పాలన కొనసాగుతుంది

- వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి
- మంత్రి నారాయణ పాలనను నెల్లూరు ప్రజలు వ్యతిరేకరిస్తున్నారు




**నెల్లూరు,ఫిబ్రవరి 2,(నవభూమి)::** అధికారులు అధికార పార్టీ నేతలకు తొత్తులుగా మారితే ప్రజా ఉద్యమం వస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,కాకాని గోవర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ తెలుగుదేశం దేశం పార్టీ వైసిపి మద్దతుదారులపై వేధింపులకు గురి చేయడమే కాకుండా వారి ఆస్తుల విధ్వంసానికి పాల్పడుతుందని విమర్శించారు.వైసిపి నేత బాలకృష్ణారెడ్డి ఇంటికి సంబంధించి 40 సంవత్సరాల డాక్యుమెంట్లు ఉన్నప్పటికీ.. కక్షపూరితంగా ఆ భవనాన్ని నిట్ట నిలువునా మంత్రి నారాయణ కూల్చి వేయించారని ఆరోపించారు.మంత్రి నారాయణ పాలనను నెల్లూరు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు.నెల్లూరులో పన్నులు చెల్లించని ఖాళీ స్థలాలకు.. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వాటిని స్వాధీనం చేసుకుంటామని బోర్డులు తగిలించడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ ఇలాంటి పోకడలే అవలంబిస్తే.. ప్రజలే రోడ్లమీదకు వచ్చి ఉద్యమించే పరిస్థితి వస్తుందన్నారు.తెలుగుదేశం పార్టీ తొమ్మిది నెలలుగా విధ్వంసకర పాలన సాగిస్తుందని అన్నారు.వైసిపి నేత బాలకృష్ణారెడ్డి ఇంటిని మంత్రి నారాయణ కక్షపూరితంగా కూల్చి వేయడంతో తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజల్లో అసహ్యం ఏర్పడిందన్నారు.బాలకృష్ణ రెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడి న్యాయపోరాటం చేయడమే కాకుండా.. ఈ విషయాన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి.. తెలుగుదేశం పార్టీ చేస్తున్న కక్ష పూరిత రాజకీయాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు.నెల్లూరు మున్సిపల్ కమిషనర్ ప్రజలకు మేలు చేస్తారు అనుకుంటే.. మంత్రి నారాయణ ఏమి చెప్తారో అదే చేస్తూ.. నెల్లూరు ప్రజలను ఆయన ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.నెల్లూరు 51వ డివిజన్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సొరికి సంబంధించిన 5షాపులను మూసి వేయించి.. 50 కుటుంబాలను రోడ్డును పడవేసి.. మంత్రి నారాయణ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు.ప్రజా సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్దామని.. ప్రయత్నిస్తే.. కమిషనర్ కనీసం ఫోన్ ఎత్తి సమాధానం చెప్పే పరిస్థితిలో కూడా లేరన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో మంత్రి నారాయణకు అధికారులు.. సహకరించ లేదా అని ప్రశ్నించారు.ఈరోజు అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని.. వారు తమ తీరు మార్చుకోవాలన్నారు.ప్రతిపక్షంలో మంత్రి నారాయణ ప్రజా సమస్యలు పట్టించుకోకుండా.. జిల్లా నుంచి పారిపోయారని.. ఈ రోజు బాధ్యత గల ప్రతిపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుంటే..తమ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోటంరెడ్డితో మంత్రి నారాయణ భేటీ





**నెల్లూరు–నవభూమి :** ఒక్క నెల్లూరులోనే రూ.120 కోట్ల ట్యాక్స్ పెండింగులో ఉందని మంత్రి నారాయణ తెలిపారు. నెల్లూరు నగరంలో పెన్షన్ల పంపిణీలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. నెల్లూరు నగరంలో మున్సిపల్ కమిషనర్ వర్సెస్ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వివాదం అవస్తవమని చెప్పారు. చట్టాలకు అనుగుణంగా అధికారులు పని చేస్తారని అన్నారు. అధికారులకు రూల్ పొజిషన్ ప్రకారమే నడుచుకోమని చెప్పామని అన్నారు. ట్యాక్స్ విషయంలో ప్రజలను ఇబ్బంది పెట్టకుండా సమయం ఇవ్వడంతో పాటు నెల వాయిదాల్లో కట్టమన్నామని మంత్రి నారాయణ చెప్పారు.ప్రజలు కట్టాల్సిన ట్యాక్స్ విషయంలో ఆలస్యం అయితే సిస్టం ఎలా నడుస్తుందని అడిగారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి, ప్రజల నాడి ఆయనకు బాగా తెలుసునని చెప్పారు. ప్రజలు ట్యాక్స్ కడితే వారికి కావాల్సిన వసతులు వస్తాయని తెలిపారు. రాష్ట్ర ఖజానా ఖాళీ అయిన ఇచ్చిన మాటకు ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టుబడి ఉన్నారని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ సమయంలో పేదల కళ్లల్లో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మిగిలిన హామీలు సైతం త్వరితగతిన అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. డిప్యూటీ మేయర్ నియమకంపై కార్పొరేటర్లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు.ఏ నిర్ణయమైనా కట్టుబడి ఉంటాం: ఎమ్మెల్యే కోటంరెడ్డి మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇవాళ(శనివారం) భేటీ అయ్యారు. గంట పాటు ఈ సమావేశం సాగింది. నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నిక పై ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. నగర డిప్యూటీ మేయర్ నియామకంలో మంత్రి నారాయణ నిర్ణయం అంతిమమని చెప్పారు. మంత్రి నారాయణ ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.